విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

రాజకీయ పరిస్థితులు విధ్వంసకరం

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవివి సత్యనారాయణ మూర్తి

విశాలాంధ్ర - నెల్లూరు: దేశంలో రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు చాలా విచిన్నకరంగా విధ్వంసకరంగా తయారయ్యాయని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవివి సత్యనారాయణ మూర్తి అన్నారు. జిల్లా సీపీఐ రాజకీయ శిక్షణ తరగతులకు ఆదివారం విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 1919లో రష్యాలో విప్లవం సాధించిన ఎనిమిదో మహాసభలో మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతం ప్రకారం శాస్త్రీయ పునాది ఏర్పడాలన్నారు. కమ్యూనిస్టు విప్లవం అంటే ఏమిటో అది ఎలా అనివార్యమో ప్రజలకు వివరించేలా ఉండాలన్నారు. దేశంలో సమస్యల పైన వ్యాసాల ద్వారా ప్రసంగాల ద్వారా ప్రజలకు తెలియజేస్తూ ప్రజలకు దగ్గరయి పార్టీల పటిష్టకు కార్మికుల కర్షకుల సాధనలకు పనిచేసే విధంగా ఉండా లన్నారు. ముగింపు సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులలో జిల్లా విభజనల తర్వాత అన్ని శాఖల పటిష్టం చేస్తూ జిల్లా లోని పార్టీ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభు త్వాలు చేస్తున్న అవినీతి, అక్రమాల పై ఎండ గడుతూనే ఉన్నా మ ని తెలిపారు. సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిం చనున్న బస్సు యాత్రకు సంబంధించి పూర్తి సమాచారాన్ని త్వరలోనే అందరికీ తెలియ పరుస్తామన్నారు. జిల్లాలో రైతాంగం కార్మికులు ఎదు ర్కొంటున్న సమస్యలపై 23న బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు సన్న హాలు చేస్తున్నా మన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 127 శాఖలు ఏర్పడ్డాయన్నారు. రామా యపట్నం పోర్టు, జన్‌కో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, నీటి వనరు లకు సంబంధించి అన్నింటి పైన పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గత మూడు రోజులుగా నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగ తులకు ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన జిల్లా సహాయ కార్యదర్శి ఎం మాలకొండయ్య మాట్లాడుతూ తరగతులకు సంబంధించి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజులపాటు భోజనం టిఫిన్ వసతి ఏర్పాట్లకు సహకరించిన వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్ర మంలో నెల్లూరు నగర కార్యదర్శి అరిగెల నాగేం ద్ర సాయి. ఆత్మకూరు ని యోజకవర్గం కార్యదర్శి యామాల మధు రైతు సంఘ నాయకులు షేక్ షా న్ వాజ్. జిల్లా కార్యవర్గ సభ్యు లు రమణయ్య, నంద య్య ప్రజా సంఘాల నాయ కు లు, మహిళలు పాల్గొన్నారు.

అజీజ్ ను పరామర్శించిన చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆరోగ్య పరిస్తితి పై ఆరా సంపూర్ణ ఆరోగ్యం తో కోలుకోవాలని ఆకాంక్షించారు. సుమారు అర గంట సేపు అజీజ్ కు టుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. రాజకీయంగా అజీజ్ కు ఏ మాత్రం గౌరవం తగ్గదని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఇటీవల కాలంలో కిడ్నీ కి సంబంధించిన చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ను టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదివారం హరనాథ పురం లోని అజీజ్ నివాసం లో ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్తితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకుని తిరిగి ప్రజా క్షేత్రంలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షించారు. అబ్దుల్ అజీజ్ కుటుంబ సభ్యులతో సుమారు అరగంట సేపు చర్చించారు. వారి బాగోగులు తెలు సు కున్నారు. అజీజ్ కు రాజకీయంగా ఏ మాత్రం గౌరవం తగ్గదని కు టుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. వారితో పాటు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ, బీద రవిచంద్ర, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తాళ్ళపాక అనురాధ, దొద్దపనేని రాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రేయస్ హైవే సిటీ కొత్త వెంచర్ ప్రారంభం

-అంజనీ హైవే సిటీ, కస్టమర్ మేళా

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు బైపాస్ రోడ్ లో ఆదివారం శ్రేయస్ న్యూ వెంచరును లాంచింగ్ చేశారు. నెల్లూరు జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగంలో శ్రేయస్ సంస్థదూసుకు వెళుతున్న సంగతి తెలిసిందే. ఈ సంస్థ మనుబోలు బైపాస్ రోడ్ లో కొత్తగా ఐదు ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించింది. దీని పేరు అంజని హైవే సిటీగా నామ కరణం చేశారు. సుమారు 65 ప్లాట్లనుకస్టమర్లకు అందించ నున్నారు. ఈ ప్రయత్నంలో శ్రేయస్ సీఎం డి కుంపటి బాబు ఆగస్టస్ ఆధ్వర్యంలో ఆదివారం ఇక్కడ శ్రీకారం చుట్టారు. డైరెక్టర్ కుంపటి జోనా రిచేర్డ్ ఆధ్వర్యంలో అసోసియేట్స్ ని సత్కరించారు. ఈ వెంచర్ లాంచింగ్ కార్యక్రమంలో జబర్దస్త్ టీం అప్పారావు వినోద్ నవీన్ కస్టమర్లను సందడి చేశారు. జబర్దస్త్ టీం సభ్యులు రాకతోశ్రేయస్ వెంచర్ పేరు మారు మోగింది. సిఎండి కుంపటి బాబు అగస్టస్ సినీ హీరోయిన్ ఈరోజు కార్యక్రమానికి మిస్ కావడం వెంచర్ ప్రారంభానికి లోటు కనిపించింది జబర్దస్త్ టీమ్ ఈ ప్రాంతంలో కనిపించడం మొదటిసారి కావడంతో చాలా మంది వీరితో ఫోటోలు దిగడానికి ఇష్టపడ్డారు. చాలామంది గ్రూప్ ఫోటోలు సెల్ఫీలు తీసుకున్నారు. జనరల్ మేనేజర్ కూరపాటి కృష్ణారెడ్డి (సైట్ఇంచార్జ్)కావలి శీనయ్య , హజరత్త పిల్లిమిట్ల సుబ్బారావు, రావుల అంకయ్య, బుజేంద్ర, ఆనంద్, మనుబోలు మోహన్ రెడ్డి, జోగి చెన్నయ్య పాల్గొన్నారు.

గద్దర్ మృతి ప్రజా ఉద్యమాలకు తీర్చలేని లోటు

విశాలాంధ్ర - కావలి: ప్రజాగాయకుడు గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీర్చలేని లోటని సామాజిక, మహిళా కార్యకర్త సి.శారద పేర్కొన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాటలకు గుర్తుగా ప్రజానౌకగా, ప్రజా ఉద్యమాలకు ఊపిరులూదుతూ దశాబ్దాల పాటు ప్రజాసమస్యల పరిష్కారానికి తన కలం, గళం వినియోగించి చైతన్యబాటలో జనాలను నడిపించి స్ఫూర్తినిచ్చిన ప్రజా గాయకుడు గద్దర్ ,హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ తర్వాత వచ్చిన సమస్యలకు చికిత్స పొందుతూ కన్నుమూయడం ఉద్యమ కారులను తీవ్ర విషాదం కలిగించిందన్నారు. కర్షకుల కోసం, కార్మికుల కోసం వారి సమస్యల పరిష్కారాన్ని తనవైన సాహిత్యం, గానాలతో పాటల రూపంలో విస్తృతంగా తీసుకుని వెళ్ళిన గద్దర్ మరణానికి తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తూ నివాళులర్పిస్తున్నాని ఆమె తెలిపారు.

గంగమ్మ పొంగళ్లలో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం రుద్రకోట గ్రామంలోని గంగమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్రమంలో ఆదివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రకోట గ్రామ టిడిపి నేతల ఆహ్వానం మేరకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి ముఖ్య నాయకులు తుళ్లూరు మల్లికార్జున, దాసరి శ్రీనివాసులు, పేరం రవిబాబు, పులుసు లక్ష్మయ్య, కాంద్రా సతీష్, దేగ శ్రీకాంత్, దేగ నిరంజన్, దేగా తిరుమల, వాక ఓబుల్ రెడ్డి, పులుసు రమేష్, కిన్నెర శశి, శివ, ముసునూరు వెంకటసుబ్బయ్య, చల్ల వెంకటేష్, పులుసు జగదీష్, మోహన్, అంకాల పరమేశ్వర్, పోతలబోయిన ఉదయ్, దేగ హరి, దేగ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రూ.10 కోట్ల తో వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేయాలి

- యూనియన్ చీఫ్ కోఆర్డినేటర్ జి. ఈశ్వరయ్య

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటంసమాజంలో ప్రయివేట్ ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని చీఫ్ కోఆర్డినేటర్ జి ఈశ్వరయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశం నెల్లూరు నగరంలోని కొండయ్యపాలెం గేట్‌లోని అంబేద్కర్ భవన్లో యూనియన్ జిల్లా అధ్యక్షులు కెవికె విశ్వ మోహన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 80 వేల పైచిలుకు ప్రైవేటు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని వారికి గుర్తింపు కార్డులు గాని పిఎఫ్ గాని ఈఎస్ఐ గాని కనీస వేతనంతో పాటు సరైన పనివేళ కల్పించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని ప్రైవేటు ఉపాధ్యాయుల శ్రమ శక్తితో రాష్ట్ర విద్యా వ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ దానికి కారణమైన ఉపాధ్యాయుల భవిష్యత్తు మాత్రం ఎక్కడ వేసిన గొంగడు అక్కడే ఉందని మన హక్కులు సాధించుకోవాలంటే మనమే సంఘటితంగా పోరాటం చేయాలని తద్వారా అనే మన హక్కుల సాధన సులభతరం అవుతుందని మన సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు . ఈ సమావేశానికి మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూనియన్ చీఫ్ కోఆర్డినేటర్ జి ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులు పడేటువంటి కష్టాలు అంతా అంతా కాదని తమ కుటుంబం బాధ్యతను సైతం పక్కనపెట్టి తాము పనిచేస్తున్న స్కూల్ యాజమాన్య అభివృద్ధికి రాష్ట్ర విద్యాభివృద్ధికి అనలేని కృషి చేస్తున్నారని కానీ యాజమాన్యాలు కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ వారికి కావలసిన కనీస వసతుల కల్పనలో తీవ్రంగా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం గుంటూరు మహానగరం సెప్టెంబర్ 17వ తేదీన వేదిక కాబోతుందని ఈలోపురాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలపై పదివేల కరపత్రాలతో విస్తృత ప్రచారం నిర్వహించబోతున్నామని ఈ ప్రచారంలో రాష్ట్ర వ్యాపితంగా ఉన్న ఉపాధ్యాయులంతా భాగాస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిటీయఫ్ నాయకులు కె.సుబ్బారెడ్డి ఎఐటీయుసి జిల్లా అధ్యక్షులు వి.రామరాజు యూనియన్ రాష్ట్ర నాయకయలు ప్రత్యూష్ సుబ్బారావు రామనాదం అనిల్ కుమార్ దాక్టరు చెన్నకేశవులు నిర్మల శ్రీనివాసరావు పి.లీలా మైహన్ టి.గౌరీశంకర్ కె.కొదండరామిరెడ్డి కె.ధనపాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 15 మంది తో రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర కన్వీనర్ గా పి.లీలా మోహన్ తో పాటు 15 మంది సభ్యులను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రింది తీర్మానాలను మహాసభ ఆమోదం తెలిపింది. ఉపాధ్యాయులకు ప్రైవేట్ స్కూల్స్ నుంచి గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు.

బిటిఏ లో నూతన ఉపాధ్యాయులు చేరిక

విశాలాంధ్ర - కావలి: బిటిఏ చేస్తున్న సర్వీసు చూసి, పూలే, అంబేద్కరిజం పట్ల ఆసక్తి కలిగిన పలువురు ఉపాధ్యాయులు ఆదివారం బిటిఏ (బహుజన టీచర్స్ అసోసియేషన్) లో చేరారు. స్థానిక డివిజన్ బిటిఏ (కార్యాలయం లో డివిజన్ కన్వీనర్ బి.ఆనంద్ ఆధ్వర్యంలో ప్రాంతీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధానకార్యదర్శి చిట్టేటి రమేష్ మాట్లాడుతూ కావలి డివిజన్ లోని ఆరు మండలాలో బిటిఏ సభ్యత్వం నమోదు పూర్తి చేసి, నూతన మండలాలలో కూడా బిటిఏ కమిటీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. జలదంకి మండలం నుండి పి.యేసుదాసు, బి.రోశయ్య, కొండాపురం మండలం నుండి పదర్ల శ్రీనివాసులు, ఏఎస్ పేట నుండి ఇస్మాయిల్, కావలి మండలం నుండి బి.నాగేంద్ర, బిటిఏ జిల్లా, రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బిటిఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్ మాట్లాడుతూ నూతనంగా చేరిన వారికి స్వాగతం పలుకుతూ ఇతర ఉపాధ్యాయ సంఘాలలో ఉన్న బహుజన ఉపాధ్యాయులు బిటిఏ లో చేరేలా కావలి డివిజన్ నాయకులు పని చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు.రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ పి.ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే చాలా కాలం నుండి అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మయ్యమాట్లాడుతూ ఆగష్టు 12వ తేదీ జిల్లా కేంద్రం లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే 12 గంటల ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ మణి సుబ్బు, జిల్లా ప్రచార కార్యదర్శి కె.కృష్ణ ప్రసాద్, జిల్లా కార్యదర్శి టి.రవి, పి.శివరామయ్య, ఎ.సురేష్ బాబు, చిట్టేటి శ్రీనివాసులు, పి.సదాశివయ్య, కె .శ్రీనివాసులు, గుర్రం మాల్యాద్రి, జ్ఞాన శేఖర్, సత్యనారాయణ, రంతుల్లా, డి.రమణయ్య, గాలంకి మాల్యాద్రి, ఏ.కిషోర్, ఏ.తిరుమలేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - నెల్లూరు: గవర్నమెంట్ బీసీ బాలురుల వసతి గృహమునెంబర్ 1 హాస్టల్లో ఉన్న 100 మంది బాలురకు సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథి . మలవతు వెంకటసుధాకర్ గారు డిప్యూటీ కలెక్టర్ సివిల్ సప్లై విజిలెన్స్ పాల్గొన్నారు ఆయన గారు మాట్లాడుతూ మీరందరూ పేదవాళ్లు మీ తల్లిదండ్రులు పేదవాళ్లు కాబట్టి నీకు ప్రభుత్వ పాఠశాలలో మరియు రాష్ట్ర బీసీ హాస్టల్ లో పెట్టి చదివిస్తున్నారు మీరందరూ బాగా చదవాలి ఉన్నత స్టేజి ఎదగాలి మీ తల్లిదండ్రులు మంచి పేరు తేవాలి మంచి ఉద్యోగస్తుల అవ్వాలి అని కోరారు ఈరోజు పుచ్చలపల్లి రాధాకృష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడైన పుచ్చలపల్లి సతీష్ కుమార్ రెడ్డి గారు సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారికి దుప్పట్లు ఇప్పించి మిమ్మల్ని పంపిణీ మంచి కార్యక్రమము సహారా స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు నిరుపేదలకు పిల్లల కొరకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారు బీసీ హాస్టల్ వార్డన్ రమణయ్య గారు మాట్లాడుతూ మనం అడకముందే సమస్త వారు వచ్చి మమ్మల్ని విచారించి పేద పిల్లల కొరకు ఈ దుప్పట్లు తెచ్చి పంపిణీ చేయడం మంచి కార్యక్రమం దుప్పట్లు ఇప్పించిన సతీష్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సొసైటీ సభ్యులు పటాల రహమతుల్లా ఖాన్ వసతిగృహం సిబ్బంది పాల్గొన్నారు

వైసిపి నాయకుల దాడులకు టిడిపి భయపడదు

- దౌర్జన్యాలకు, దోపిడీలకు కేరాఫ్ అడ్రస్ వైసిపి
- నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మాలేపాటి

విశాలాంధ్ర - కావలి: వైసిపి నాయకుల దాడులకు తెలుగుదేశం భయపడదని నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. ఆదివారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల అధ్వాన్న పరిస్థితిని పరిశీలిస్తున్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై పుంగనూరులో జరిగిన ఘటన వైసీపీ పార్టీ నీచ రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసినటువంటి చంద్రబాబు నాయుడు ని పుంగనూరులో అడ్డుకోవడం పెద్దిరెడ్డి దిగజారుడుతనాన్ని తెలియజేస్తుందన్నారు. పుంగనూరు పాకిస్తాన్ అయితే కాదుగా అని ప్రశ్నించారు ? మీ దౌర్జన్యాలకు భయపడే వ్యక్తి చంద్రబాబు కాదని, కేవలం పెద్దిరెడ్డి దోపిడీలు ఎక్కడ భ యటపడతాయోనని ఇటువంటి చర్యలు చేపట్టడం సరికాదని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత దౌర్జన్యాలకు, దోపిడీలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన వారి తాటతీస్తామని హెచ్చరించారు. తదుపరి ప్రజా గాయకుడు గద్దర్ ఆకస్మిక మరణానికి చింతిస్తూ కాసేపు సంతాపం ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఎగూరి చంద్రశేఖర్, జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రఫీ అహ్మద్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, పట్టణ మైనారిటీ విభాగం అధ్యక్షులు అబ్దుల్ రహీం, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు శానం హరి, ప్రళయకావేరి మల్లికార్జున, ఉప్పాల మాల కొండయ్య, కాంద్ర సతీష్, పట్టణ పార్టీ మహిళా నేతలు ద్రోణాదుల వాసంతి, అమర జ్యోతి, కొల్లూరు అశ్విని, శానం సువర్ణలక్ష్మి, రాపూరి రాధమ్మ, జాహీరాబి, హసీన తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆదుకోవడం అభినందనీయం

విశాలాంధ్ర - కావలి: దాతలు ముందుకు వస్తూ సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న చిన్నారులను ఆదుకోవడం అభినంద నీయమని సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవి కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న 27 మంది పిల్లలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, పిల్లల పేర్లు మీద పోస్టాఫీసు నందు ప్రతి నెలా రూ.1000 నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజే శారు. తిరుపతి జిల్లా పసుపు లేటి వారి పల్లె గ్రామానికి చెందినా బెంగుళూరు బ్రహ్మయ్య - విజయ లక్ష్మి దంపతుల కుమార్తె చిన్నారి బావన్య పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు అన్నదానం నిర్వహించారు. సంస్థ సంరక్షణలో ఉన్న రామ్ చరణ్ కు ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, యమ్ వి యస్ ప్రసాద్ రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

టిడిపి విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేద్దాం

- బూత్ లెవెల్ కన్వీనర్ల సమీక్షలో మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: రానున్న ఎన్నికల్లో టిడిపి ఘన విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేద్దామని, మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. ఆదివారం3,4,5,6,7,8 డివిజన్ల క్లస్టర్ తో లక్ష్మీపురం కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ డోర్ డోర్ తిరిగి ఓటర్ల జాబితా, మార్పులు, చేర్పులు వంటివి జగర్తగా నమోదు చేయాలని చూపించారు. ఆయా డివిజన్లలో జరుగుతున్న ఓటర్ నమోదు వంటి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. పగడ్బందీగా ఓటర్ సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తో పాటు ముఖ్య నేతలు క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అభివృద్ధి ఏది?

- తీవ్ర విమర్శలు చేసిన జనసేన నేతలు

విశాలాంధ్ర - కావలి: మున్సిపాలిటీ లో అభివృద్ధి లేదని, రోడ్లు అధ్వానంగా ఉండటంతో పాటు డ్రైనేజీలు లేక మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ ప్రజలను రోగాల బారిన పడేలా చేస్తున్నప్పటికీ పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని నియోజకవర్గ జనసేన ఇంచార్జి అలహరి సుధాకర్ విమర్శించారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ముసునూరు 14 వ వార్డులో "జనం కోసం జనసేన" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ముసునూరు లో మెయిన్ రోడ్ అధ్వాన్నంగా ఉందని, వీధి దీపాలు కూడాలేవని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో జనసేన గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేసుకొని కావలి పట్టణాన్ని కనకపట్టణం గా తీర్చిదిద్దుకుందామని వారికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి, 14వ వార్డు అధ్యక్షుడు, నియోజకవర్గ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రినాద్, రిషికేష్, శరణ్, అగస్టీన్, సుధీర్, మస్తాన్, నాగార్జున, రాము, ప్రవీణ్, రెడ్డి సురేష్, మాధవ్, సతీష్, అజాం, కలేశ, వంశీ, మహేంద్ర తదితర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభతో మాదిగలు సత్తా చాటుదాం: ఎంఎస్‌పి

విశాలాంధ్ర- జలదంకి: షెడ్యూల్ కులాల వర్గీకరణకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి సూరిపాక వాసు దేవరావు మాదిగ మాదిగ,ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ డిమాండ్ చేశారు. ఉదయగిరి నియోజకవర్గం, జలదంకి మండలం ఎస్సీ కాలనీలో ఆదివారం ఎంఎస్పీ సీనియర్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమంపై సమావేశాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, బిజెపి గతంలో తాముఅధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని చెప్పి నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు దాటినా వర్గీకరణ అంశాన్ని పరిష్కరించడంలో మాదిగలను నమ్మించి మోసం చేసిన పార్టీగా బిజెపి నిలుస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ కై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లాలని లేదంటే, వైసీపీ తో పాటు మాదిగ ప్రజలను వర్గీకరణ విషయంలో మోసం చేసిన పార్టీలతో రాజకీయంగా తాడోపేడు తెల్చుకొనేందుకు మాదిగల విశ్వరూప మహాసభతో మామహాసభ అంతిమ యుద్ధానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. 20 లక్షల మంది ప్రజలతో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గంలోని జలదంకి మండలంలోని మాదిగ ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధనకు ఆగస్టు మూడో వారంలో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రావినూతల చినరాములు,ఎమ్మార్పీఎస్ నాయకులు చెరుకూరి వెంకటేశ్వర్లు మాదిగ,దేవరపల్లి మాదవ,కావలి శ్రీనివాసులు, కేవిపిఎస్ నాయకులు అంథోని, మనోజ్, డి.శ్రీనివాసులు, ఒంగోలు సాంసన్, రాజేంద్ర, పందిటిజాని, పి.ప్రవీణ్ మాదిగ, విద్యార్థి నాయకులు, మండలంలోని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సర్వేపల్లి లో డిపాజిట్ కూడా రానివ్వం: మంత్రి

విశాలాంధ్ర- నెల్లూరు: రానున్న ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో తనపై పోటీ చేసే అభ్యర్థికి డిపాజిట్ కూడా రానీయకుండా చేయాలన్నదే తన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్దన్ రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి ముత్తుకూరు మండల కేంద్రంలో జరిగిన సభలో మండలంలోని వివిధ గ్రామాల నుండి ఇతర పార్టీలకు చెందిన యువత సుమారు 500 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంత్రి, పార్టీ మండల కేంద్రం నెట్ ఆ విష్ణు వర్ధన్ రెడ్డిల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గం నుండి తాను వరుసగా రెండు పర్యాయాలు గెలుపొందడం జరిగిందన్నారు.. పోలీస్ స్టేషన్లకు వెళ్లి పోలీసులు బెదిరించడం సోమిరెడ్డికి పరిపాటిగా మారిందనీ తెలిపారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తమ పార్టీ కార్యకర్తలపై అనేక కేసులు పెట్టించిన దాఖలాలు అనేకం ఉన్నాయి అన్నారు. ఈ నియోజకవర్గంలో పోటీ చేసే వ్యక్తి ఎవరనేది పక్కన పెడితే తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రానీయకుండా చేస్తానని ఆయన అన్నారు. తాను వైసిపి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేస్తున్నానని తమ పార్టీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేని అన్నారు. యువతకు అవకాశాలు మెండుగా ఉంటాయని వచ్చే ఎన్నికల్లో యువత దగ్గరుండి ఓటర్లను తీసుకుని వచ్చి ఓటింగ్ చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగవరపు సుగుణ, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకట రమణయ్య, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్, ఎంపిటిసి సభ్యులు, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, నవీద్ భాష, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్ రెడ్డి, శివ, సీనమ్మ, సర్పంచ్ బూతులక్ష్మి, నాయకులు కాకుటూరు లక్ష్మణ్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, దువ్వూరు రామ సుబ్బారెడ్డి, కోదండరామిరెడ్డి, ముత్యం గౌడ్, మారు సుధాకర్ రెడ్డి, ఆలపాక సీనయ్య పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ మృతి ప్రజా కళారంగానికే తీరని లోటు: సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల సీపీఐ జిల్లా సమితి తమ ప్రజల సంతాపాన్ని తెలిపింది. గద్దర్ ప్రజా గాయకుడిగా ప్రజా ఉద్యమాలలో వామపక్షాల ఉద్యమ వ్యాప్తికి కృషి చేశారని, అటువంటి నాయకుడు మృతి చెందడంతో వామపక్షాల పార్టీలకు పెద్ద తీరని లోటు అని సీపీఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య అన్నారు. గద్దర్ మృతి ప్రజా కళాకారులు, కళా రంగానికి తీరని లోటు అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాల కొండయ్య అన్నారు. గద్దర్ మృతి వామపక్ష ఉద్యమానికే కాక ప్రజా కళా రంగానికి కూడా తీరనిలోటు అని సీపీఐ నెల్లూరు నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి అన్నారు. మొదటి నుంచి వామపక్ష ఉద్యమానికి కృషి చేస్తూ దేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి గద్దర్ అని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్ మృతి ప్రజా పాటకి తీరని లోటు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజా గాయకుడు గద్దర్ మృతి ప్రజా పాటకి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. గద్దర్ మెదక్ జిల్లా లోని తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ, శేషయ్యలకు 1949లో దళిత కుటుంబంలో జన్మించాడని. విద్యాభ్యాసం నిజామాబాదు జిల్లా మహబూబ్ నగర్ లో, ఇంజనీరింగ్ విద్య హైదరాబాద్ లో జరిగిందని, 1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నారు.భావ వ్యాప్తికోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేశారన్నారు. దీని కోసం ఆయన బుర్రకథను ఎంచుకున్నారని తెలిపారు. ఆయన ప్రదర్శనను చూసిన పలువురు బలహీన బడుగు బలహీన వర్గాల వారు ఆయన చేస్తున్న పోరాటం పై ఆకర్షితులై తెలంగాణ కోసం నాటి నుంచి ప్రజా కళాకారులుగా ఏర్పడి ఆశయాన్ని కొనసాగిస్తూ వచ్చారని, ఆయన మృతితో ఒక పెద్ద ప్రజా కళాకారుడుని రాష్ట్రం కోల్పోయిందని ఈశ్వరయ్య అన్నారు.

విశాలాంధ్ర - కావలి : ప్రజా గాయకుడు, ప్రజా కవి, బడుగు, బలహీనవర్గాల విప్లవ స్ఫూర్తి గద్దర్ మృతి పట్ల టిడిపి నాయకులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రఘాడ సానుభూతి తెలిపారు. అపోలో ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ఆదివారం తుదిశ్వాస విడవడం పట్ల గద్దర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ పాట ఎప్పుడూ సామాజిక సంస్కరణల పాటే అని, ఆయన నిరంతరం సామాజిక న్యాయం కోసమే బతికారన్నారు. ఆయన మరణం ఊహించనిదన్నారు. సామాజిక న్యాయ ప్రవక్తల భావాలు, మాటలు, వారి జీవితాలు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూ జీవించే ఉంటాయన్నారు. గద్దర్‌కి తెలుగు జాతి సెల్యూట్ చేస్తోందని తెలిపారు. గద్దర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాని తెలిపారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank
ALLAHABAD
BANKING THAT'S # TWICE AS GOOD
స్ట్రెస్డ్ ఎసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
డి.నం.5-1-679: సురభి ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్ కోటి, హైదరాబాద్-500 001. ఫోన్: 040-2465 1169

అనుబంధం-4-ఎ [నిబంధన 8(6) చూడుము]

స్థిర ఆస్తుల విక్రయానికి అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు) 2002, నిబంధన 8(6) కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

(రుణగ్రహీత/హామీదారు యొక్క పేరు చిరునామా) ఎం/ఎస్. సోనాక్, రిజిస్టర్డ్‌ఆఫీస్: డి.నం: 24/1/1574, 1వ క్రాస్ రోడ్, ఎస్‌పి బంగ్లా రోడ్, దర్గామిట్ట, నెల్లూరు 524 004 ఎం/ఎస్. సోనాక్, ఫ్యాక్టరీ చిరునామా: సర్వే నెం.278, 499 & 500 ఇనుకుర్తి గ్రామం పొదలకూరు మండలం, నెల్లూరు- 524 409. శ్రీమతి కోడూరు నీరజ (సోనాక్‌లో మేనేజింగ్ పార్టనర్ & హామీదారు) డి.నం.25-1479, గౌతమి నగర్, పొదలకూరు రోడ్, నెల్లూరు 524004. శ్రీమతి కోడూరు రమ (ఎం/ఎస్ సోనాక్‌లో భాగస్వామి & హామీదారు) డి.నం.24-1-1574, 1వ క్రాస్ రోడ్, ఎస్‌పి బంగ్లా రోడ్, నెల్లూరు 524004. శ్రీ కోడూరు విజయ్ మోహన్ రెడ్డి (ఎం/ఎస్ సోనాక్‌లో హామీదారు & తనఖాదారు) డి.నం.24-1-1574, 1వ క్రాస్ రోడ్, ఎస్‌పి బంగ్లా రోడ్, నెల్లూరు 524004. శ్రీ కోడూరు సురేష్ కుమార్ రెడ్డి (ఎం/ఎస్ సోనాక్‌లో హామీదారు) డి.నం.25-1479, గౌతమి నగర్, పొదలకూరు రోడ్, నెల్లూరు 524 004 నుంచి సెక్యూరిటీ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్, ఎస్ఏఎం బ్రాంచ్, హైదరాబాద్ కు బకాయి పడిన మొత్తం రూ.49,34,60,657.74 (నలభై తొమ్మిది కోట్ల ముప్పది నాలుగు లక్షల అరవై వేల అరువందల యాభై ఏడు రూపాయల డెబ్బైనాలుగు పైసలు మాత్రమే) (30.06.2023 నాటికి) లను తిరిగి రాబట్టేందుకు సెక్యూరిటీ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్, ఎస్ఏఎం బ్రాంచ్, హైదరాబాద్ అధీకృత అధికారి ద్వారా లాంఛనం గా స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/అధీనం చేసిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని 'ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అక్కడ ఉన్నది ఏదైనా ప్రాతిపదిక'పై తేదీ: 23.08.2023 న విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమైనది.

ఇ-వేలం విధానం ద్వారా విక్రయానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు ఈ కింద పేర్కొనడమైనది:

తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు	ఆస్తి 1: శ్రీ కె.విజయమోహన్ రెడ్డికి చెందినది... ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, వావిలేటిపాడు గ్రామం, నారాయణ మెడికల్ కాలేజ్ వెనుక, శ్రీ లక్ష్మీనగర్ లేఅవుట్, ప్లాట్ నం. 01, 02, 03, 04, 06, 07, 08, 09,10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 24, పట్టా నెం.152&337, సర్వే నం. 149/4 & 265/1లోని బహిరంగ భూమి. మొత్తం విస్తీర్ణం: విక్రయ దస్తావేజు పత్రం నం.9299/2007 ప్రకారం 947.58 అంకణాలు లేదా 7580.67 చదరపు గజాలు. సరిహద్దులు ఈ కింది విధంగా: ఐటెమ్ నం:1 హద్దులు: తూర్పు: సాగునీటి కాలువ, పడమర: జె.శ్రీనివాసులు రెడ్డి భూమి, ఉత్తరం: ఎన్.భక్తవత్సలరెడ్డి భూమి, దక్షిణం: జి.కృష్ణారెడ్డి భూమి. ఐటెమ్ నం:2 హద్దులు: తూర్పు: జి.కృష్ణారెడ్డి భూమి. పడమర: సాగునీటి కాలువ, ఉత్తరం:సాగునీటి కాలువ, దక్షిణం: ఎన్.భక్తవత్సలరెడ్డి భూమి.
పూర్వపు రుణభారం	ఏమీలేవు
రిజర్వు ధర	రూ.2,32,00,000/-
ఇఎండి మొత్తం	రూ.24,00,000/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.50,000/-
ఇ-వేలం తేదీ&సమయం	23.08.2023 మ.12:00 నుండి 03:00 గం. వరకు
ఆస్తి యొక్క ఐడి నం.	IDIBSAMH040521_2
తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు	ఆస్తి 2: శ్రీమతి కె. రమకు చెందినది. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, ఎంజిబి ఫెసిలిటీ మాల్ వెనుక, ఎస్‌పి బంగ్లా రోడ్, సి.ఎ.ఎస్. నం. 563/3, పాత డి.నం. 24-1/1488, కొత్త డి.నం. 24-1-1574 వద్ద నివాసిత భవనం. విక్రయ దస్తావేజు నం. 14625/2003 ప్రకారం మొత్తం విస్తీర్ణం: 28.375 అంకణాలు లేదా 227 చదరపు గజాలు. సరిహద్దులు ఈ క్రింది విధంగా: తూర్పు: 20 అ॥ల వెడల్పు మున్సిపల్ రోడ్డు, పడమర: కొంత విస్తీర్ణం వి.నాగమ్మకుచెందిన స్థలం & కొం్త విస్తీర్ణం కృష్ణమ్మకు చెందిన స్థలం ఉత్తరం: బి.పాపిరెడ్డి & ఓబుల్‌రెడ్డి యొక్క లేఅవుట్ ప్లాట్లు, దక్షిణం: కొండయ్య ప్లాటు.
పూర్వపు రుణభారం	ఏమీలేవు
రిజర్వు ధర	రూ.96,00,000/-
ఇఎండి మొత్తం	రూ.10,00,000/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.50,000/-
ఇ-వేలం తేదీ&సమయం	23.08.2023 మ.12:00 నుండి 03:00 గం. వరకు
ఆస్తి యొక్క ఐడి నం.	IDIBSAMLH_11
తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు	ఆస్తి 3: శ్రీ కె. విజయమోహన్ రెడ్డికి చెందినది. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొండాయపాలెం గేట్ రోడ్డు, మిలిటరీ కాలనీ, సి.ఎ.ఎస్. నం.588, ప్లాట్ నం. 112, వార్డ్ నం.24-2, పాత డి.నం. 1091, కొత్త డి.నం. 24-6-589 వద్ద భూమి మరియు భవనం. విక్రయ దస్తావేజు నం. 6786/2002 ప్రకారం మొత్తం విస్తీర్ణం: 266.66 చదరపు గజాలు లేదా 33.33 అంకణాలు. సరిహద్దులు ఈ క్రింది విధంగా: తూర్పు: ప్లాట్ నం.113లో ఇల్లు, పడమర: ప్లాట్ నం.111 లో ఇల్లు, ఉత్తరం: ప్లాట్ నం.99లో ఇల్లు,దక్షిణం: రోడ్డు.
పూర్వపు రుణభారం	ఏమీలేవు
రిజర్వు ధర	రూ.1,11,00,000/-
ఇఎండి మొత్తం	రూ.12,00,000/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.50,000/-
ఇ-వేలం తేదీ&సమయం	23.08.2023 మ.12:00 నుండి 03:00 గం. వరకు
ఆస్తి యొక్క ఐడి నం.	IDIBSAMLH_12

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనేందుకు మా యొక్క ఇ-వేలం సేవను అందించు సర్వీస్ ప్రొవైడర్ ఎంఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.mstcecommerce.com)ను సందర్శించవలసిందిగా బిడ్డర్లకు సూచించడమైనది. సాంకేతిక సహాయానికై దయచేసి ఎంఎస్‌టిసి సహాయ కేంద్రం నం.033-22901004 మరియు సర్వీస్ ప్రొవైడర్ సహాయకేంద్రంలో అందుబాటులో ఉన్న ఇతర నంబర్లకు కాల్ చేయగలరు. ఎంఎస్‌టిసి లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కొరకు దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ఇఎండి స్థితి కొరకు దయచేసి ibapifin@mstcecommerce.com లను సంప్రదించగలరు. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనల కొరకు దయచేసి https://ibapi.inలో చూడగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాల కోసం దయచేసి హెల్ప్‌లైన్ నంబర్ '18001025026' మరియు '011-41106131'లో సంప్రదించగలరు.

https://ibapi.in మరియు www.mstcecommerce.com వెబ్‌సైట్‌లో ఆస్తి కొరకు వెదుకుతున్నప్పుడు పైన తెలిపిన ఆస్తి ఐడి సంఖ్యను ఉపయోగించాల్సిందిగా బిడ్డర్లకు సూచించడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేదీ : 14-07-2023
సం/-అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

కొండ బిట్రగుంటలో సంచలనం రేపిన మూడు హత్యలు

ఉలిక్కిపడ్డ బోగోలు ప్రజలు

విశాలాంధ్ర -బిట్రగుంట: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వేంచేసి ఉన్న ప్రశాంత ఆధ్యాత్మిక కేంద్రమైన కొండ బిట్రగుంటలో ఆదివారం మూడు హత్యల ఉదంతం సంచలనం రేపింది. శనివారం అర్ధరాత్రి ప్రాంతంలో హత్యలు జరిగినప్పటికీ ఆదివారం మధ్యాహ్నం వెలుగు చూడడంతో ఈ వార్త దావణంలా వ్యాపించి బోగోలు మండలం ఒక్క సారిగా ఉలిక్కిపడింది. బాధితుల కథనం మేరకు బోగోలు మండలం కొండ బిట్రగుంట కు చెందిన మందాటి మాల్యాద్రి కుమారుడు మధుకి బుచ్చిరెడ్డి పాలెం మండలం బట్టేపాడు దీన్నే కు చెందిన వాడకుప్ప కిష్టయ్య కుమార్తె మౌనికకు పదేళ్ల క్రితం వివాహం అయ్యింది. వారికి ఎనిమిది సంవత్సరాల బాబు ఉన్నాడు. మధు రైల్వే ఉద్యోగం చేస్తున్న ప్పటికీ తాగుడుకు బానిసై తల్లిదండ్రులతో కలిసి మౌనికను వేధింపులకు గురి చేసేవాడు. దాంతో కుటుంబాల మధ్య కలహాలతో మౌనిక పుట్టింటి వద్ద ఉంటూ మద్రాసులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తోంది. ఇటీవల మధు అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో తొమ్మిదవ తేదీ జరిగే

కర్మకాండలకై మౌనిక తండ్రి కిష్టయ్య అమ్మమ్మ శాంతమ్మ లతో కలిసి కొండ బిట్రగుంటకు వచ్చింది. ఆ క్రమం లో శనివారం రాత్రి జరిగిన గొడవలో మృతు రాలి మామ మాల్యాద్రి, మరిది చంద్రమౌళి, మౌనిక కుటుంబ సభ్యు లను ముగ్గురుని దారుణంగా కొట్టి హత్య చేసినట్లు తెలిసింది. వారిద్దరూ ప్రస్తుతం పరారీలో ఉన్నా రు. విషయం తెలుసు కున్న కావలి డిఎస్పి వెంకట రమణ, సిఐలు రాజేష్ గిరిబా బు హుటా హుటిన సంఘటనా స్థలాన్ని క్లూస్ టీం డాగ్ స్క్వార్డులతో పరిశీలించి విచారిస్తున్నారు. మృతదే హాలను పోస్టుమార్టం నిమిత్తం కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

గ్యాస్ సిలిండర్ వాడకంపై అవగాహన

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలో లక్ష్మీ తిరుమల కళ్యాణ మండపంలో ఎల్పిజి గ్యాస్ సిలిండర్ వాడకం పై ఎస్ ఓ భాస్కరరావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డెలివరీ బాయ్ గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ ఏ విధంగా చెక్ చేసుకోవాలి అనే అంశం పైన ఎస్ ఓ భాస్కరరావు అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ తీసుకునే ప్రతి ఒక్క వినియోగదారుడు తప్పనిసరిగా సిలిండర్ వాల్ చెక్ చేయించుకుని తీసుకోవాలని భాస్కరరావు అన్నారు. ప్రతి వినియోగదారుడు తప్పని సరిగా ఐదు సంవత్సరాలు ఒకసారి సురక్ష పైపు మాత్రమే వాడాలన్నారు.

ఎన్జీవో సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: ఆగస్టు 21 22 వ తేదీలలో విజయవాడలో జరగబోయే ఏపి ఎన్జీవో సంఘం 21 వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి ఆవిష్కరిం చారు. అనంతరం మంత్రి ని 21 రాష్ట్ర మహా సభలకు ఏపీ యన్ జీ ఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి

శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు, నాయుడు. వెంకటస్వామి రాష్ట్ర మహా సభలకు ఆహ్వానం పలికారు. మంత్రి ఈ మహా సభలకు రావ డానికి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, అసోసి యేట్ అధ్యక్షులు నంది మండలం ఆంజనేయ వర్మ, ఆర్గనైజిం గ్ కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, ఉపాధ్యక్షులు నల్లగొండ్ల మధు, నెల్లూరు నగర కార్యదర్శి దేగల. మార్కండే యులు, పొదలకూరు అధ్యక్షులు కే.శ్రీనివాసులు నెల్లూరు నగర కార్యవర్గసభ్యులు శ్యామ్ సన్ బాబు పాల్గొన్నారు.

అంకమ్మ ఆలయ పునర్నిర్మాణానికి విరాళాల వెల్లువ

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సంకల్పించి దిగ్విజ యంగా అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠా కార్యక్రమం సెప్టెంబర్ 7వ తేదీన నిర్వహించను న్నారు.

అందులో భాగం గా పునర్నిర్మాణం కోసం మద్దిశెట్టి యలమందయ్య ధర్మపత్ని సుశీలమ్మ జ్ఞాపకార్థం కుమారుడు వెంకటేశ్వర్లు 25,116 రూపాయలు అమ్మవారికి కానుకగా మానుగుంట మహీధర్ రెడ్డి సమక్షంలో విరాళంగా అందజేశారు . అమ్మవారి బంగారు యంత్రం కోసం ఏల్చూరి కిషోర్ సతీమని వెంకట సాయి మేఘన రూ.6,250 పెటేటి. లక్ష్మీ నారాయణ ధర్మపత్ని హైమ 2 గ్రాముల బంగారం విలువ చేసే నగదును, రూ.12,501 చింతలపూడి మోహన్ రావు సతీమణి సుభాషిని ఒక గ్రామ విలువచేసే 6251 రూపా యల నగదును విరాళం గా అందించారు. చిత్తారు వెంకటేశ్వర్లు సతీమణి అపర్ణ 1 గ్రాము విలువచేసే నగదు రూ.6250 పునర్నిర్మాణ కమిటీ సభ్యులు యెనిమిరెడ్డి వెంకటరెడ్డి, సూరం వేణు గోపాల్‌రెడ్డి, మద్దిశెట్టి వెంకటేశ్వర్లు, మురారి శెట్టి శ్రీకాంత్‌కు అందించారు.

13న మహమ్మద్ రఫీ మ్యూజికల్ నైట్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ప్రముఖ గాయకులు జవీద్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మహమ్మద్ రఫీ 43 వ వర్ధంతి సందర్భంగా, ఈనెల 13వ తేదీన మహమ్మద్ రఫీ మ్యూజికల్ నైట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఆ ప్రోగ్రాం అధ్యక్షులు జావిద్, సయ్యద్ సమీ తెలిపారు. మ్యూజికల్ నైట్ పోస్టర్లను విడుదల చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక టౌన్ హాల్ లో సాయంత్రం ఏడు గంటలకు మ్యూజికల్ నైట్ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజ్య సభ సభ్యులు ప్రభాకర్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని కళాకారులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మ్యూజికల్ నైట్ కార్యక్రమాన్ని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మున్న, అస్లం పాల్గొన్నారు.

కాకర్ల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

విశాలాంధ్ర- ఉదయగిరి: నియోజకవర్గ పరిధిలోని సీతారాంపురం మండలంలో దేవి శెట్టిపల్లి గ్రామానికి చెందిన మారసూల వెంకట నారాయణ గత కొద్దిరోజులుగా పక్షవాత వ్యాధితో బాధపడుతున్నారు. స్థానిక కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నియోజకవర్గ టీడీపీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన నారాయణ కుటుంబ సభ్యులకు రూ 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కాకర్ల సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ నల్లి రామయ్య, ద్వారా కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కలివెల బాలస్వామి, రవికుమార్, ట్రస్ట్ కోఆర్డినేటర్ ముత్తుకూరు సుమన్ పాల్గొన్నారు.

సైడ్ కాలువల నిర్మాణం చేపట్టాలని వినతి

ఎమ్మెల్యే ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండల పరిధిలోని పొంగూరు గ్రామ ఎస్సీ కాలనీలో మురికి సైడ్ కాలువలు లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని వాపోతున్నారు. ఆత్మకూరు శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కాలనీని సందర్శించి నప్పుడు కాలనీవాసులు సమస్య ను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సైడ్ కాలువ నిర్మాణం చేపడతా మని హామీ ఇచ్చారని అయి తే నేటికి సంవత్సరాలు గడుస్తున్నా కాలు వ పనులు చేపట్టినట్టు ఎక్కడ దాఖలాలు కని పించడం లేదు.. వర్షం వచ్చిన ప్రతిసారి నానా అవస్థలు పడుతున్నామని ప్రభుత్వం ద్వారా గ్రామానికి వచ్చే అరకొర నిర్మాణ పనులు స్థానిక పాలకులు నివసిస్తున్న ప్రాంతాలన్నీ పనులు చేసుకొని సరిపెట్టు కుంటు న్నార ని, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మురికి నీరు ప్రక్కన నివసిస్తున్న ప్రజలు దోమల ద్వారా రోగాల బారిన ఎక్కడపడతారో అని, తపనతో ఆ కాలనీ కి చెందిన ఓ వ్యక్తి తన ఆరోగ్య పరిస్థితి బాగా లేకున్న కూడా స్వయంగా మురి కి కాలువ లో ఉన్న చెత్త పిచ్చి మొక్కలు శుభ్రం చేస్తూక న పడ్డారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా వారు భావిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి కాలనీ వాసులకు ఇచ్చిన హామీ ని నిలబెట్టుకొని దోమలకు ఆవాసాలుగా. రోగాలకు అవకాశాలు గా మారి ఉన్న ఎస్సీ కాలనీ సైడ్ కాలువ నిర్మా ణ పనులు చేపట్టి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు వేడు కుం టున్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన మనుబోలు వైసీపీ నాయకులు

విశాలాంధ్ర- మనుబోలు: రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని మనుబోలు వైసీపీ నాయకులు ఆదివారం నెల్లూరులోని ఆయన నివాసంలో కలుసుకున్నారు. వైసీపీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి , పార్టీ నాయకులు మనుబోలు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్, కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, ముంగర రవీందర్ రెడ్డి, సూరపనేని కిషోర్ నాయుడు, కోసూరు కోటేశ్వరగౌడ్, దాసరి రాజా, గౌడు మంత్రిని కలుసుకున్నారు.

చలో విజయవాడ విజయవంతం చేయండి

- 7న విజయవాడలో రైతుల ధర్నా- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో ప్రతి రైతు 2.45 లక్షల రూపాయల రుణభారంతో ఉన్నారని ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదే శ్ మూడో స్థానంలో ఉన్నదని అత్యధిక పేద రైతులు , కౌలు రైతులేనని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి షానవాజ్ తెలిపారు. సాగు చేసే ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయలు సాగు సాయం ప్రభుత్వం అందించాలని కోరుతూ మండలంలో రైతులకు కరపత్రాలు అందజేశారు. విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే మహా ధర్నాలో ఈ ప్రాంత రైతులు పాల్గొని వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా చూడాలని కోరారు. రైతులకు కౌలు రైతులకు అన్ని రకాల పంట రుణాలను రెండు లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలని ,కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తేవాలని, 50 ఏళ్ళ పైబడిన రైతులకు, కౌలు రైతులకు పదివేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ మోటా ర్లకు మీటర్లు బిగించాలని ఆలోచన ఉపసం హరించుకోవాలని ఉచిత విద్యుత్తును కొనసాగించాలని కోరా రు. సర్వే నెంబర్లు వారీగా యూనిటీగా పరిగణించి పంటల భీమా వర్తింపజే యా లన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ, రైతు సంఘం జిల్లా సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, సభ్యులు వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

ముస్లింలు అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ముస్లిం లు అన్నీ రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే తమ ధ్యేయ మని, ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ జాఫర్ అలీ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ముస్లిం లు ఆర్థికంగా, సామాజికం గా అభివృద్ధి చెందేలా కృషి చేయా లన్నారు. గత ప్రభుత్వాల నుంచి తమ ముస్లిం లను రాజకీయంగా వాడుకుం టున్నారే అని ఆవేదన వ్యక్తం చేశారు. తమను కేవలం ఓటు బ్యాంకుగానే వినియోగించు కుంటు న్నారన్నారు. తమకు తుతు మంత్రంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు అమలు చేస్తు న్నాయని విమర్శిం చారు. ముస్లింలకు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టాలని కోరారు. రాజకీ యాలలో అధిక శాతం రిజర్వే షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ వేదిక నాయకులు సలావుద్దీన్, హాజీ అబ్దుల్ కలాం, ఖలీల్ సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

జగన్ వైజాగ్ వెళితే అక్కడ టీడీపీ మెజారిటీ మూడు రెట్లు అధికం

- టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జగన్‌మోహన్‌రెడ్డి వైజాగ్ వెళితే అక్కడ టీడీపీ మెజార్టీ మూడు రెట్లు పెరుగుతుందని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ నేతలు కార్యకర్తల సమావేశం లో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నెల్లూరు లోని కస్తూరి దేవి గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడు తూ వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నాన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మనపై తప్పుడు కేసులు పెడుతు న్నారన్నారు. దాడులు చేస్తున్నారని, అయితే ప్రజాస్వామ్యంలో ఈ తరహా రాజకీ యాలకు ప్రజల మద్దతు ఉండదని, అందుకే అంగళ్లు, పుంగనూరులో ప్రజా తిరుగు బాటు మొద లైందన్నారు. తమ నేరాల్లో పోలీసులను కూడా వైసీపీ నేతలు భాగస్వాములు చేస్తున్నా రన్నారు.తమ నేరాల్లో పోలీసులను, వ్యక్తులను భాగం చేయడం ద్వారా వారిని తమ ఆధీనంలో పెట్టుకుని పనిచేస్తారన్నారు. దీని వల్ల వారి జీవితం నాశనం అవుతుందని, పోలీసు అధికా రులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. అవసరం అయితే ఉన్నతా ధికారుల అదేశాలతో విభేదించండి.. నెల్లూరు రూరల్ టీడీపీ కి బలమైన నియోజకవర్గం.. వచ్చే ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గంలో టీడీపీ గెలవాలి.. వైసీపీ చేసే అరాచకాలకు కాలం చెల్లిందన్నారు. వచ్చే ఎన్నికల్లో పులివెందుల కూడా గెలవబోతున్నామన్నారు. అంటే 175 గెలిచే అవకాశం ఉందని, 'సైకో పోవాలి అని మనం పోస్టర్ వేస్తే. సైకో అనే పదం కనపడకుండా అధికారులు స్టిక్కర్ వేశారన్నారు. జగన్ నిర్ణయాలు సైకో తరహా నిర్ణయాలు అని, జగన్ వైజాగ్ వస్తాను అంటే విశాఖ ప్రజలు వణికి పోతున్నారన్నారు. జగన్ లాంటి ఐరన్ లెగ్ వద్దని విశాఖ ప్రజలు అనుకుంటున్నారన్నారు. జగన్ రుషికొండకు కాదు..ఇడుపుల పాయకు పోతే దరిద్రం పోతుంది.. జగన్ విశాఖ వెళితే అక్కడి వాతావరణం పొల్యూట్ అవుతుంద´న్నారు. జగన్ విశాఖ వెళితే ఉత్తరాంధ్ర లో టీడీపీ మెజారిటీ రెండు మూడింతలు పెరుగుతుం దన్నారు. శనివారం రాత్రి నెల్లూరుకు విచ్చేసిన చంద్రబాబు నాయుడుకి కస్తూరిదేవి గార్డెన్స్ వద్ద టీడీపీ నేతలు మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పి. నారాయణ, ఆనం రాంనారాయణ రెడ్డి, టిడిపి జాతీయ కార్యదర్శి బీదా రవిచంద్ర, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితర జిల్లా పార్టీకి చెందిన ముఖ్యనేతలు చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు.

షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు షైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు, ఊరిబయట శివారు ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలను గుర్తించి ఇళ్ళల్లో ఉన్న పాత దుస్తులు, కొత్త దుస్తులను సేకరించి వారికి ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ రహీమ్ మాట్లాడుతూ ఈ సంస్థ మన అందరిది, నిరుపేదలను ఆదుకోవడమే ప్రధాన లక్ష్యం, ఇంకా మంచి మనసుతో ఫౌండేషన్ కు సహాయసహకారాలు అందిస్తారని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ మంచి పుణ్య కార్యక్రమానికి సహాయసహకారాలు అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో పేదలకు ఈ సంస్థ అండగా నిలుస్తోంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు నయీమ్ బాష, రసూల్, డాక్టర్ రాయ్ ,అబ్దుల్ నబీ భాష ,పాల్గొన్నారు .

కాంచీపురం నారాయణి సిల్క్స్.. ఇప్పుడు నెల్లూరులో..

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రపంచ వ్యాప్తంగా మన పట్టుచీరలకు విస్తృతంగా లభిస్తున్న ప్రాచుర్యం, ఆకర్షణ వంటి అనేక అంశాలు వాటికి ప్రత్యేక స్థానం కల్పించాయి. ఈ నేపథ్యంలో 2019లో పివిఎస్ అభినయ్, సురేశ్ శీర్ల, టికేశవ్ గుప్తా, టి రాకేశ్ చేతులు కలిపారు. పట్టు చీరలలో నాణ్యతకు, వైవిధ్యానికి పెద్దపీట వేస్తూ, కాంచీపురం నారాయణి సిల్క్స్ నెలకొల్పారు. ఈ క్రమంలో నెల్లూరు బెజవాడ గోపాలరెడ్డి సర్కిల్, మాగుంట లేఅవుట్, మినీ బైపాస్‌రోడ్‌లో తమ ఏడవ షోరూమ్‌ను ప్రముఖ హీరోయిన్ కుమారి ప్రజ్ఞాజైస్వాల్ ఆదివారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడి వైవిధ్యభరితమైన సంప్రదాయ డిజైన్లు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఈ వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు ఎంతో ఆనందంగా వుందన్నారు. కాంచీపురం నారాయణి సిల్క్స్ డైరెక్టర్ పివిఎస్ అభినయ్ మాట్లాడుతూ తమ షోరూమ్‌లో ప్రతి చీరలోనూ కస్టమర్ల అభిరుచి అణువణువునా ప్రతిబింబిస్తుందన్నారు. దీనికి తమ డైరెక్టర్ల బృందం భారత ఉపఖండంలో చేసిన విస్తృత అధ్యయనమే కారణమన్నారు. పట్టుచీరలకు సంబంధించి తమ పరిశోధన, శ్రమ వంటివి వీటి తయారీలో కనిపిస్తాయన్నారు. కంచిపట్టు, ధర్మవరం, ఆరణి, గద్వాల్, కోటా, పోచంపల్లి, మహేశ్వరి, కోయంబత్తూరు, బెనారస్, చందేరి వెరైటీలు మొదలుకుని దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత కళాకారుల పనితనం, నైపుణ్యాలు తమ షోరూమ్‌లో దర్శనమిస్తాయన్నారు. తమ కస్టమర్స్‌కి సంపూర్ణమైన ఆనందాన్ని, సంతృప్తిని కలిగిస్తాయన్నారు.

ప్రతీ మహిళకూ ప్రత్యేకం

పట్టుచీరెలలోని వైవిధ్యాన్ని ఇష్టపడే వారికి నెల్లూరు కాంచీపురం నారాయణి సిల్క్స్ షోరూమ్‌లోని కలెక్షన్స్‌ఉక్కిరిబిక్కిరి చేస్తాయని ఏ డిజైన్‌కి ఆ డిజైనే ప్రత్యేకంగా అంతులేని అనుభూతి కలిగించి ఆనందంలో ముంచెత్తుతాయని, అటు సంప్రదాయంతో పాటు ఇటు అధునాతన జీవన శైలిని సైతం అద్భుతంగా మేళవించి నాణ్యతను, రంగరించిన పట్టు చీరెల సముదాయం అన్నారు.

పురుషుల హుందాతనాన్ని ఇనుమడింపజేసే ప్రత్యేక కలెక్షన్స్!

అత్యంత ప్రాచుర్యం పొందిన డి.రాయల్ బ్రాండ్ పురుషుల వస్త్రాలు ఈ షోరూమ్‌లో ప్రత్యేకంగా లభిస్తున్నాయి. పర్వదినాలు, పూజలు, వివాహాది శుభకార్యాలు లాంటివేడుకలకు ఇవి అచ్చంగా సరితూగి పదిమందిలో మీ ప్రత్యేకతను చాటుతాయన్నారు. ఒక వైపు సంప్రదాయం పద్ధతినీ, మరో వైపు అధునాతన జీవన శైలినీ ప్రతిబింబించటం డి రాయల్ బ్రాండ్ పురుషులకు ప్రత్యేకత అన్నారు. ఈ బ్రాండ్‌కి చెంఇన కలెక్షన్స్ అన్ని తరాల అభిరుచులనూ ప్రతిబింబించే వెరైటీలు షేర్వాణీ, ఇండో- వెస్ట్రన్ సూ ట్స్, జోద్‌పూరీస్ కుర్తా, డిజైనర్ సూట్స్, బ్లేజర్స్ వంటివి నెల్లూరు కాంచీపురం నారాయణి సిల్క్స్ షోరూమ్‌లో లభిస్తా యన్నారు.

యానాదుల శ్మశానాన్ని వదలని మట్టి మాఫియా

- యానాదుల సంఘం ప్రధాన కార్యదర్శి చేవూరి దుర్గాప్రసాద్

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కందుకూరు, మట్టి మాఫియా చివరికి శ్మశానాలను కూడా విడిచిపెట్టడం లేదని నెల్లూరు జిల్లా యానాది సంక్షేమ సంఘం కందుకూరు ప్రధాన కార్యదర్శి చేవూరు దుర్గాప్రసాద్ అన్నారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒక ఎకరా భూమి యానాదుల స్మశాన వాటిక రెవెన్యూ సర్వేనెంబర్ 632 గల భూమిలో ఈరోజు మట్టి మాఫియా వారు మట్టిని తవ్వుతున్నారని తెలుసుకుని వారి దగ్గరికి వెళ్లగా మాకు తెలియదు మీ స్థలమని, తప్పైపోయిందని వెళ్లిపోయారు. అనుమతులు లేకుండా యానాదులు భూమి లో మట్టి తవ్వకాలు వారిపై రెవెన్యూ పోలీస్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని యానా దుల సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఆరోగ్య వంతమైన సమాజంని నిర్మించాలని డాక్టర్లకు వినతి

విశాలాంధ్ర- జలదంకి: వైద్యులు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణా నికి కృషి చేయాలని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి వైద్యులకు విజ్ఞప్తి చేశారు. వైద్యులు వైద్య వృత్తికే వన్నెతెచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిం చాలన్నారు. డాక్టర్ బి సి రాయ్, రామచంద్రారెడ్డి లాంటి వారిని వైద్యులు ఆదర్శంగా తీసుకొని ప్రజలకు వైద్య సేవలు అందిం చాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు మధ్యతరగతి వారు వైద్యం కోసం తమ సంపాదనలో 40శాతం పైగా ఖర్చు చేస్తున్నారని, నిరుపేదలైతే అప్పుల పాలు అవుతు న్నారన్నారు. వైద్య విజ్ఞానాన్ని ప్రజలకు అందించి సంపూర్ణమైన ఆరోగ్య భారతావనినీ నిర్మించేం దుకు వైద్యులు కృషి చేయా లన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ వైద్యశాలల నుంచి నాణ్యమైన వైద్యం అందించి ఆరోగ్యకర మైన సమాజాన్ని నిర్మించాలన్నారు.

ఫైబర్ గేటెడ్ చెక్ డాం ఆవశ్యకతను చంద్రబాబుకు వివరించిన బొల్లినేని

విశాలాంధ్ర -జలదంకి: రాష్ట్రంలోనే వినూత్నంగా జలదంకి చిప్పలేరు పై నిర్మించిన ఫైబర్ గేటెడ్ చెక్ డాం (బ్రిడ్జి కం చెక్ డాం) ల ఆవశ్యకతను మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కి ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు వివరించారు. ఆదివారం నెల్లూరులోని కస్తూరి దేవి గార్డెన్స్ లో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం పై యుద్ధభేరి కార్యక్రమం టిడిపి నేతలతో జరిగింది. టిడిపికి చెందిన అతిరథ మహారథులు,మాజీ మంత్రు లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టుతో పాటు పలు ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. ఈ క్రమంలో చెక్ డాం నిర్మాణంతో పరిసర ప్రాంతాలలో భూగర్భ జలాలు పెరిగిన విషయం, రహదారిగా బ్రిడ్జి ఉపయోగపడుతున్న వైనాన్ని బొల్లినేని వెంకట రామారావు అందరు దృష్టికి తీసుకువచ్చారు.

నేడు అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరుగుతుందని రాళ్లపాడు పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కాకుమాని మాధవరావు, ఉపాధ్యక్షుడు నంబూరు సుధాకర్ రావు, రైతు నాయకులు గోరంట్ల బ్రహ్మయ్య, పులిచెర్ల సుబ్బారెడ్డి, కాట్రగుంట వెంకటప్ప నాయుడుటాదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించుటకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని, వలేటి వారి పాలెం మండలం శ్యామీరపాలెం గ్రామ లంచ గొండి రెవెన్యూ అధికారి మల్లేశ్వరి పై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని అవినీతి, అక్రమాలు, అనేక ఇతర సమస్య లను తక్షణం పరిష్కరించేందుకు అవినీతి అధికారులపై తక్షణం చర్యలు తీసుకో వాలని కోరుతూ సబ్ కలెక్టర్‌ను కలవడానికి రైతు సంఘాల నాయకులు రైతులు అందరూ పాల్గొని సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

హస్త కళాకారుల కార్డు ఉపయోగాలు తెలుసుకోవాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: కేంద్ర ప్రభుత్వం హస్త కళాకారులకు ఇచ్చే ఆర్టిసన్ కార్డుల ఉపయోగాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, విశ్వకర్మ కౌన్సిల్ యోజన సెల్ జిల్లా కన్వీనర్, నవ నిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కుమార్ అన్నారు. ఈ మేరకు విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గం మండలాలలో ఆర్టిసన్ కార్డు ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. చేతివృత్తి సూక్ష్మ కళాకారులకు ఎటువంటి ఉపయోగాలు కలుగుతాయి..కేంద్ర ప్రభుత్వం ఈ కార్డులను ఎందుకు ప్రవేశపెట్టింది.. అనే విషయం పై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఈ కార్డు ద్వారా మనం ఏ విధంగా లబ్ది పొందాలి అనే విషయాన్ని ప్రతి ఒక్క హస్త కళాకారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతి వృత్తిదారుల కొరకై విశ్వకర్మ కౌన్సిల్ యోజన సెల్ అనే ఒక శాఖను ఏర్పాటు చేసి ఉన్నారన్నారు. ఆ సెల్ ద్వారా అర్హులైన ప్రతి హస్త కళాకారుని గుర్తించి, వారికి ఆర్టిసన్ (హస్త కళాకారుల) గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. హస్త కళాకారుల కార్డుల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఫలాలను కళాకారులు వినియోగించుకోవాలని కోరారు. కార్డులు పొందిన హస్త కళాకారులు ఎన్నో ప్రయోజనాలు పొందుతారన్నారు. హస్త కళాకారులు తయారుచేసిన వస్తువులు, పలు స్వర్ణాభరణాలు తదితర కళాకృతులు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్లో ప్రదర్శన, అమ్మకాలకు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నో ప్రయోజనాలు కలిగిన ఈ హస్త కళాకారుల కార్డును అర్హులైన ప్రతి ఒక్కరూ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలువురు జనసేనలో చేరిక

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: స్థానిక 24 వ డివిజన్ లోని పలువురు ప్రజలు, జనసేన రూరల్ నాయకులు భాను, హేమచంద్ర యాదవ్, సురేష్ ల ఆధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీలోకి చేరారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కునుకుల కిషోర్ కండువాలను తప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ బిడ్డల భవితకు నాణ్యమైన విద్యని, రేపటి మన ఆరోగ్యానికి విలువైన వైద్య సౌకర్యాల్ని ఉచితంగా తమ జనసేన పార్టీ కల్పించనుందని తెలిపారు. ఇందిరమ్మ కాలనీ నుంచి దాదాపు 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కాలనీలో ఉదయాన్నుంచి సాయంత్రం వరకు ప్రతి ఒక్కరు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే వారన్నారు. శ్రామికుల కష్టం తెలియజేసే విధంగా, తమ నేత పవన్ కళ్యాణ్ భుజంపై ఎర్ర కండువా ధరించి ఉంటారని తెలిపారు. ఎంతోమందికి ఆయనంటే అభిమానం, ఆయన చేసే పనులు మీద ప్రజలకు నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. కొందరు ప్రజలు పెత్తందారుల భయంతో తమ పార్టీలోకి చేరడం లేదని అన్నారు. వారందరికీ తోడుగా మేము ఉంటామన్నారు. ?ఓటర్ల కొత్త జాబితా రాగానే ప్రతి వార్డులో వెరిఫికేషన్, జనసైనికులతో చేపట్టి బూతు లెవల్లో ప్రతి వార్డులో కూడా జనసైనికులని నిలిపే ప్రయత్నం చేస్తామన్నారు. జన సేనకు అధికారమిస్తే అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి సిద్ధాంతాన్ని, నిజం చేసేయాల జనసేన పాలనా విధానాలు ఉంటాయన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీని ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్ సురేష్, నగేష్, శ్రీను, శ్రావణ్, హేమచంద్ర యాదవ్,భాను, బన్నీ, చిన్న రాజా, షాజహాన్, ఖలీల్ పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన కావ్య కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి: నెల్లూరు లోని కస్తూరి దేవి గార్డెన్స్ నందు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ప్రముఖ పారిశ్రామికవేత్త, కావ్య కృష్ణారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదివారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కృష్ణారెడ్డిని చంద్రబా బు ఆప్యాయంగా పలకరించారు.